

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 15 మార్చి 2026

పేజీలు 11




## ఆల్ ది బెస్ట్..

### రేపటి నుంచే పది పరీక్షలు!

### ఆత్మవిశ్వాసంతో రాయండి.. విజయం సాధించండి!

- జిల్లా వ్యాప్తంగా 179 పరీక్షా కేంద్రాలు.. హాజరుకానున్న 31,334 మంది విద్యార్థులు
- పరీక్షలకు 1535 మంది ఇన్విజిలేటర్లు.. సిట్టింగ్ 30, ఫ్లైయింగ్ స్క్వాడ్లు ఆరు
- ప్రత్యేక నిఘా నీడలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు...
- 144 సెక్షన్ అమలు
- సర్వ సిద్ధం అంటున్న జిల్లా విద్యాశాఖాధికారులు
- పరీక్షా కేంద్రాలకు గంటముందు విద్యార్థులు హాజరుకావాలి
- మీడియా సమావేశంలో డీఈఓ కేవీఎన్ కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

5లో..

పరీక్షా సమయం ఆసన్నమైంది. ఎంతో ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న ఆ గడియరానే వచ్చింది. విద్యార్థుల ప్రతిభను అంచనా వేసే సమయం ఆసన్నమైంది. గత ఏడాదిగా పలు రకాల పుస్తకాలతోను, స్పెషల్ క్లాసులు, ట్యూషన్లు, రెసిడెన్షియల్ స్పెషల్ కోచింగ్ క్యాంపులు, వందరోజుల ప్రణాళిక అంటూ పుస్తకాలతో పోరాడిన విద్యార్థులకు సోమవారం నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీంతో అటు విద్యార్థులకు ఇటు తల్లిదండ్రుల గుండెలల్లో ఏదో తెలియని టెన్షన్ ప్రారంభమైంది. తమ పిల్లల శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని ఆలయాల చుట్టూ తల్లిదండ్రులు హాల్ టికెట్లతో ప్రదక్షణలు చేస్తూ మొక్కులు చెల్లిస్తామని ప్రతినభూణుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

పలు ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులు నుంచి అక్రమ వసూళ్ళు

అక్రమ సంపాదనతో బినామీ పేర్లతో రూ.10 కోట్లు అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు




## ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ప్రధానోపాధ్యాయుడు

# రూ.6కోట్లు శఠగోపం

ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జి.రవి అతని భార్య జి.సంగీతల పేరుతో ఉన్న బ్యాంక్ ఖాతాలు స్టేట్ మెంట్ పరిశీలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు

చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య, జిల్లాలో నిరుద్యోగులు నుంచి వసూళ్ళు

వై సి పి ప్రభుత్వంలో భార్య పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ వసూళ్ళు

బంగారు నగలు, తాకట్టుపెట్టి/ ప్రవేటు ఫైనాన్స్ నుంచి రూ, 10 వడ్డీతో తెచ్చి ఇచ్చామంటూ బాధితుల ఆవేదన

నమ్మించిమోసం చేసిన కుప్పం ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు జి.రవి పై చర్యలు తీసుకోండంటూ భాదితుల విజ్ఞప్తి

5 లో




### సూళ్లూరుపేటలోని శ్రీ వెంకటేశ్వర జువెలెర్స్ షాపులో

# భారీ దోపిడి

*తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని కచ్చేరి వీధిలోనీ శ్రీ వెంకటేశ్వర జూవెలర్స్‌లో శనివారం మధ్యాహ్నం సమయంలో షాపులో దోపిడికి పాల్పడ్డారు. గుర్తుతెలియని ఓ దుండగుడు కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ కొంతసేపు అక్కడే అటు ఇటు తిరుగుతూ అనంతరం ఒక్కసారిగా షాపు యజమాని కళ్లలో కారం పొడి చల్లి బంగారు ఆభరణాలను దోచుకు వెల్లాడు. సుమారు రూ.30 లక్షల విలువైన 916హల్మార్క్ బంగారు నగలను అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.*

వివరాలు 8లో



## మౌలిక వసతులకు నోచుకోని

# కల్లిగుట్ట





కనీస వసతులు లేక చదవలేక పోతున్న ఎస్టీ విద్యార్థులు

ఒక్క మరుగు దొడ్డి లేని గ్రామం

నడవడానికి సిమెంట్ రోడ్డు లేదు

ఇంతవరకు నీటి కోలాయి ఎరుగనేలేదు..

**భైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్** మండలంలోని వెంగం వారిపల్లి పంచాయతీ కళ్లిగుట్టలో 40 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి గ్రామానికి చెందిన విద్యార్థులు మౌలిక వసతులు లేని కారణం చేత మధ్యలోనే బడి మానేస్తున్నారు .ఒకటి నుండి 5వ తరగతి వరకు తమ గ్రామంలో ప్రభుత్వ స్కూలు లేదు. ప్రైవేటుగా జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ వారిచే స్థాపించబడిన ఎలిమెంటరీ స్కూలు మాత్రం ఉన్నది.ఉన్నత పాఠశాల చదువులు చదవాలంటే ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి కడపనత్తం హైస్కూలుకు రావాల్సిందే.ఆర్థిక స్తోమత లేని కారణం చేత,మౌలిక వసతులు కూడా అంతంత మాత్రమే ఉండడం వలన, వీరు చదువుల స్వస్తి పలికి, పెళ్లిళ్లు చేసుకుని, మధ్యలోనే చదువుకి డ్రాప్‌అవుట్ అవుతున్నారు. దిశా నిర్దేశం చేసేవారు లేక వీరు,వీరి బతుకులు అడవికి కాసిన

మిగతా 2లో..

# మౌలిక వసతులకు నోచుకోని కళ్లిగుట్ట



## మొదటిపేజీ తరువాయి

వెన్నెల లాగ అడవులకే పరిమితమవుతున్నాయి. తాగడానికి మంచినీటి ఒక్క కోలాయి ఇంతవరకు వేయనేలేదు డ్రైనేజీ కాలువ కన్పించదు కనీసం వీధులలో సిమెంట్ రోడ్లు అసలు లేనే లేవు ఇంతవరకు మరుగుదొడ్డి ఎలా ఉంటుందో వారికి తెలియదు సంబంధిత అధికారులు కూడా ఇంతవరకు వారికి అవగాహన కల్పించిన దాకలాలు లేనేలేవు. వ్యవసాయం చేయడానికి భూములు లేవు, పక్కనే ఉన్న అడవిలో తేనే, కట్టెలు అమ్ముకుంటున్నారు అంతేకాక మండలంలో అడవికి దగ్గరగా ఉన్నటువంటి గ్రామాలైన నల్లగుట్లపల్లి కూటోళ్ల వంక నెల్లిపట్ల వంటి ఎస్టీ గ్రామాలు ఉన్నవి. ఈ గ్రామాలలో వారి అభివృద్ధి అంతంత మాత్రమే ఉన్నది. ఈ గ్రామాలకు చెందిన వారు ఇప్పటివరకు ఉద్యోగాలలో చేరడం అనేది ఎవరికీ తెలియదు. ఎస్టీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది,వారు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే మన రాజ్యాంగానికి నిజమైన అర్థం ఉంటుందని ఆ కాలంలోనే గౌరవ అంబేద్కర్ తెలియపరిచారు. ఇదే క్రమంలో కళ్లిగుట్టకు చెందిన సోమప్ప కుమార్తె నాగలక్ష్మి పదవక్లాసు మూడు సబ్జెక్టులు ఫెయిల్ అయినది. ఇక మీదట చదవనని పుస్తకాలు పక్కన పడేసి డ్రాప్అవుట్ అయినది. ఈ విషయాన్ని తెలుసుకున్న కొంతమంది సంబంధిత మండల విద్యాధికారి సుబ్రహ్మణ్యంను సంప్రదించి,ఆమెకు మళ్లీ పరీక్షలు రాసే విధంగా సమాయత్తం చేయడం కొరకు, మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ నందు ఆ విద్యార్థి పరీక్షలకు ఉత్తీర్ణులు అయ్యే విధంగా తర్ఫీ చేయించి,పరీక్షలు రాయించేందుకు చర్యలు తీసుకోవడం జరిగినది. అధికారులు ఇకనైనా స్పందించి ఈ గ్రామస్తులను గుర్తించి కనిస మౌలిక వసతులు కల్పించి వారి అభివృధికి సహకరించాలని వారు కోకుంటున్నారు.

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ప్రతి జన సైనికుడికి అండగా నేనుంటా.. ఇంచార్జ్ పొన్న యుగంధర్**



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ప్రతి జన సైనికుడికి అండగా నేనుంటా అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ,మాల కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ పొన్న యుగంధర్ అన్నారు.. శనివారం ఎస్ఆర్ పురం మండల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ పొన్నా యుగంధర్ పాల్గొన్నారు..మండల కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి తెలియజేశారు.. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో అందరూ నడవాలని ఆయన ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు అలాగే జనసేన పార్టీ సభ్యత్వ నమోదు స్వచ్ఛందంగా యువకులు ముందుకు వస్తున్నారని జనసేన పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిరంజీవి, జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చందు, చార్లెస్, పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హరి, వీర మహిళ సుబ్బలక్ష్మి, రాజేష్, జనసేన నాయకులు జాఫర్, సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల భుజాలపై నిర్మించబడింది జనసేన

**- నియోజకవర్గం ఇంచార్జ్ దేవర మనోహర్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** కార్యకర్తల భుజాలపై నిర్మించబడిన ది జనసేన పార్టీ అని చంద్రగిరి నియో జకవర్గ ఇన్చార్జి దేవర మనో హర్ అన్నారు శనివారం రాయల్ చెరువు పేటలో జనసేన ఆవిర్భావ దినోత్స వం కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకుల నడుమ సుదీర్ఘ పోరాటంతో దాదాపు దశాబ్ద కాలం నిరీక్షణ అలుపెరుగని ప్రజాసేవ కోసం తపించిన నాయకుడు పవన్ కళ్యాణ్ ని కొనియాడారు 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతం లోకి అడుగుపెట్టడం ఎంతో గర్వకారణమని అన్నారు జన సైనికులు పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి రూరల్ మండల ఇంచార్జ్ ఇవి రాయల్ నాయకులు సాయి నాగభూషణం శ్రీరామ్ గోపాలయ్య పెనుగొండ రఘునాథముని అశోక్ చందు రాయల్ బెనర్జీ వరుణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాచగున్నేరిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రాచగున్నేరిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రాచగున్నేరి పంచాయతీ కోళ్ల ఫారం దగ్గర జెండా ఆవిష్కరణ, కేక్ కట్టింగ్ మరియు జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో .. బలిజ సేన అధ్యక్షులు (కుప్పాల వెంకటేష్ దుమ్ము రాయల్), సిద్ధులు ప్రసాద్, సుబ్బారావు, నరేంద్ర బాబు, రమణ, మురళి, గిరీష్, దినేష్, వినోద్, అశోక్, విరమహిళలు రాజ్యలక్ష్మి, పుష్ప, మాలతి తదితరులు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలు బడికి పోవాలి.. ప్రగతి సంస్థ చంద్రశేఖర్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** బడివీడు పిల్లలు బడికి పోవాలని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీలో కొద్దిరోజులుగా కొంతమంది విద్యార్థులు బడికి సక్రమంగా పోకుండా ఎలాంటి కారణాలు సమస్యలు లేకున్నా కొంతమంది విద్యార్థులు ఇంటి వద్దనే వృధాగా కాలం గడిపేస్తున్నారని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోతురాజు ఉపాధ్యాయులతో ముని లక్ష్మి, రాజారాణి, శిరీష , మల్లేశ్వరి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల ఇండ్ల వద్దకు వెల్లి ఇంటింటా బడికి రాని విద్యార్థులను తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం పథకం యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు గురించి వివరించారు. విద్యార్థులకు పాఠశాలల్లో హాజరు సక్రమంగా ఉండాలని తక్కువగా ఉంటే తల్లికి వందనం పథకం రాకుండా పోయే అవకాశం ఉందని వారికి తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటి వద్దనే ఉంది కాలక్షేపం చేస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో బాల కార్మికులుగా మారే అవకాశం ఉందని బాల్య వివాహాలు కూడా జరిగే ప్రమాదం ఉందని వారికి తెలిపారు. వాంపల్లి. పల్లం ఉన్నత పాఠశాలలో ఈశ్వరయ్య గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులను గుర్తించి బడికి సక్రమంగా రావాలని వారి తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.

# లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, ఇరువర్గాలు ఉపయోగించుకోవాలి

**- జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ శ్రీకాళహస్తి పట్టణం కోర్టు ఆవరణలో 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సాంబశివ, న్యాయవాదులు, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ మెంబర్లు, అన్ని శాఖల ఉన్నత అధికారులు, కక్షిధారులు పాల్గొన్నారు. కోర్ట్ ఆవరణలో తిరుపతి, సంకల్ప హాస్పిటల్ వాళ్ళు మెడికల్ క్యాంప్ నిర్వచించారు, దీన్ని న్యాయ మూర్తులు ప్రారంభించి మెడికల్ పరీక్షలు చేసుకున్నారు. న్యాయ మూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లా డుతూ.. ఈరోజు జరుగు జాతీ య లోక్ అదాలత్ విజయ వంతం చేయాలని కోరారు, కక్షీదారులకు అవగాహన కల్పిం చి లోక్ అదాలత్ ద్వారా అప్పి లేని తీర్పును పొందవచ్చని అన్నారు. రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము ఆదా అవుతుందని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దానికి అప్పిలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాల త్‌లో అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసు కోవచ్చు అని, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రీలిటికేషన్ కేసులు అనగా కోర్ట్‌లో పెండింగ్ లేని కేసులు రాజీ చేస్తారని కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా అన్ని శాఖల ఉన్నతాధికారులకు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూపాలని తెలిపారు.





# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్** జనసేన పార్టీ స్థాపించి 12 వసంతాలు పూర్తి చేసుకుని 13 వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా స్థానిక ఏటీఎం సర్కిల్ వద్ద పలమనేరు నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి బాణాసంచా వేడుకల మధ్య భారీ కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్ర మం నిర్వహించి పవన్ కళ్యాణ్ గారిపై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు ..ఈ యొక్క కార్యక్ర మంలో నియోజకవర్గ ఇన్చార్జి ఏఎంసి వైస్ చైర్మన్ పసుపులేటి దిలీప్ సీనియర్ నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్ రూరల్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు మోత్కూరు నాగరాజు మరియు మాధవ పట్టణ అధ్య క్షులు దొంతల హరీష్ పెద్దపంజాణి అధ్యక్షులు రం పాల శివ సీనియర్ నాయకులు రమేష్ అనిల్ వినోద్ సోము హరి రాజు పవన్ నాని జనార్ధన్ శివ కుమార్ మూర్తి నగేష్ ఎం నాగరాజ్ తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## రేపు వెంకటగిరి మండలంలో విద్యుత్ అంతరాయం

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని పాల కేంద్రం వద్ద ఉన్న 132 కెవి సబ్ స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా రేపు వెంకటగిరి టౌన్, వెంకటగిరి రూరల్, డక్కిలి ,బాలాయపల్లి మండలాలలో విద్యుత్ కోత విధిస్తున్నట్లు వెంకటగిరి డి ఈ ఈ సీనయ్య తెలిపారు. వేంకటగిరి సబ్ సస్టేషన్ నందు మరమ్మత్తులు కారణంగా రేపు ఉదయము 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు తాత్కాలిక విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేశారు. దీంతో మూడు మండలాలలోని ప్రజలు గృహ అవసరాల నిమిత్తం ముందస్తు జాగ్రత్తగా నీటి నిల్వలు చేసుకోవాలని సూచించారు. ప్రజలు అందరూ కూడా ఈ అసౌకర్యానికి సహకరించవలసినదిగా తెలియచేశారు.

## మహిళలకు పౌష్టికాహారం ఎంతో అవసరం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహిళలకు పోస్టుగాహారం ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు శనివారం కుప్పం బాదూరు జడ్పీ హైస్కూల్‌రాయల్ చెరువు పాత కందులవారిపల్లి గ్రామాల్లో టాటా ట్రస్ట్ సహకారం తో విజయ వాహిని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఆవశ్యకత తెలియజేసే విధంగా చేయరాదు కళాబృందం తన నాటకాలతో అవగాహ న కల్పించారు. మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో పిల్లలకు బాలింతలకు గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం మధ్యాహ్న భోజన పథకం వంటి వాటిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సృజనకుమారి కళాకారుల టీం లీడర్ జయరాం రోజా రాణి హరినాథ్ పాల్గొన్నారు.



## భవిష్యత్తు ఫార్మాసిస్టులదే : డాక్టర్ సతీష్ బాబు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** భవిష్యత్తు ఫార్మాసిస్టులదేనని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధి డాక్టర్ సతీష్‌బాబు అన్నారు. శనివారం వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఫార్మాసిటికల్ అనలైజ్ ఫార్మాసిటికల్ కెమిస్ట్రీ భాగాల ఆధ్వర్యంలో ఏఐ 3ఎ ప్రింటింగ్ నియంత్రణ సంసిద్ధతకు నాణ్యత హామీఅంశాలపై ముగింపు సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ జనరల్ పేపర్ రచన ఆధునిక పరిశోధనలపై విద్యార్థులకు అవసరమన్నారు. అనంతరం వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక ఈ పోస్టర్ ప్రజెంటేషన్‌లపై బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు ఆర్ చంద్రశేఖర్ సదస్సు కన్వీనర్ శివగామి పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన : డీఎస్పీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని శివనాథపురంగ్రామంలో డీఎస్పీ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పోలీసు యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రపహర్ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీసులు కార్డన్‌సర్చ్ నిర్వహించా రు. ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. రికార్డులు లేని 52 స్కూటర్లు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులతో కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు వలన కలిగే అనర్థాలను గురించి వివరించా రు. ట్రాఫిక్ సమస్యలు, మహిళలు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి అసాంఘిక మత్తు పదార్థాలు క్రయ విక్రయాల గురించి1972, 112 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు తిమ్మయ్య, ఇబ్రహీం, నాగరాజు, ప్రకాష్ ఎస్సైలు వెంకటేష్, రవి, సుబ్బారెడ్డి, జ్యోతి, బాలకృష్ణ, ఇమ్మానుయేల్, హరి ప్రసాద్, స్వాతి, రామాంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.



## రేపు ఎస్వీయూలో జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో సోమవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరై సుమారు 700 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఎస్ఎస్–ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, ఏదేని డిగ్రీ, బీటెక్, ఫార్మసీ కోర్సులలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వసతి కేంద్రాల్లో భక్తులకు ఉచిత భోజనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వసతి గదులు అయిన కైలాస సదనం, గంగా సదనం రూములలో బస చేసిన భక్తుల సౌకర్యార్థము నూత నంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం నుండి ప్రవేశపెట్టడం జరిగిందని ఈవో బికే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గంటల నుండి 2 గంటల వరకు అన్న ప్రసాద వితరణ, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు అల్పాహార వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు కైలాస సదనం, గంగా సదనం రూములలో బస చేసిన భక్తులు సదరు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## చంద్రగిరి గడ్డపై జనసేన జెండా రెపరెపలు

### నియోజకవర్గవ్యాప్తంగా 13వ ఆవిర్భావ వేడుకలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు వైభవంగా జరిగాయి. నియోజకవర్గ ఇంచార్జ్ దేవరమనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా చంద్రగిరి గడ్డపై జనసేన జెండాను రెపరెపలాడిస్తామని, ప్రజల పక్షాన పోరాడ టమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే రామచంద్రాపురం మండలం రాయలచెరువులో మండల అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో గ్రామ కమిటీ అధ్యక్షు లు అనిల్ ఆధ్వర్యంలో పార్టీజెండాలను ఆవిష్కరించి, దేవర మనోహర్ సమక్షంలో వేడుకలను పండుగలా నిర్వహించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతున్న ఈ వేడుకల్లో భాగంగా పాకాల మండలం గాదంకి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు ఇంద్ర సేన రెడ్డి తన బంధువర్గంతో కలిసి జనసేనలో చేరారు. వారికి దేవర మనోహర్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతి రూరల్ మండలం పేరూరులో ఇంచార్జ్ యువరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మురళి నాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ అనంతరం వేసవి దృష్ట్యా చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని ఇతర మండలాల్లోనూ వేడుకలు అట్టహాసంగా సాగాయి. చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేటలో మండల అధ్యక్షులు జస్వంత్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయగా, ఎర్రవారి పాలెం మండల నాయకులు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంతగేటు వద్ద భారీఎత్తున సంబరాలు నిర్వహిం చారు. పార్టీ 13 ఏళ్లు పూర్తి చేసుకుని 14వ ఏట అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, సామాన్యుల గొంతుకగా జనసేన నిలబడుతుందని, రాబోయే ఎన్నికల్లో చంద్రగిరిలో మార్పు ఖాయ మని దేవర మనోహర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల ఇంచార్జ్ యువిరాయల్, ఏడు మండలాల అధ్యక్షులు, జనసేన సాయి, స్థానిక నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులపై నకిలీ సందేశాలను నమ్మొద్దు

### ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ బిల్లుల పేరుతో వినియోగదారులకు పంపబడుతున్న నకిలీ సందేశాలను నమ్మవద్దని ఏపీఎస్పీడీసీఎల్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో కోరారు.మీ విద్యుత్ బిల్లు బకాయి ఉంద ని, వెంటనే చెల్లించకపోతే విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని హెచ్చరిస్తూ, మరిన్ని వివరాల కోసం ఒక ఫోన్ నంబరును సంప్రదిం చాలంటూ కొందరు విని యోగదారులకు సందేశాలు అందుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అయితే ఇటువంటి అసత్య, నకిలీ సందేశాలను నమ్మి మోసపోవద్దని వినియోగదారులకు సూచించారు. విద్యుత్ బిల్లులు, సేవలకు సంబంధించిన సమాచారా న్ని ఏపీఎస్పీడీసీఎల్ అధికారిక మార్గాల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.సందేహాస్పదమైన సందేశాలు వచ్చినట్లయితే వెంటనే స్థానిక విద్యుత్ కార్యాలయంలోని అధికారులనుగానీ లేదా సిబ్బందిని గానీ సంప్రదించాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై టోల్‌ఫ్రీ నంబరు1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్‌బోట్ నంబరు 91333 31912తో వాట్సాప్ చాట్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు.



## గురుకుల విద్యార్థినీలకు విద్యాసామాగ్రి పంపిణీ

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల కమ్మనపల్లిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు పబ్లిక్ పరీక్షలకు అవసరమగు విద్యాసామాగ్రిని శనివారం మహతి ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు చెల్లెలు ఎల్.శాంతమ్మ ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థినీలకు ప్యాడ్లు, పెన్నులు, రబ్బర్లు, జామెంట్రీ బాక్సులు తదితర విద్యాసామాగ్రిని పాఠశాలప్రధానోపాధ్యాయురాలి సమక్షంలో అందించారు. శాంతమ్మ మాట్లాడుతూ విద్యార్థినీలు జీవితంలో ముందంజలో ఉండాలంటే చదువును ఆయుధంగా మలచుకోవాలని సూచించారు. పేదరికాన్ని జయించాలంటే విద్య మాత్రమే మార్గమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను గౌరవించి, క్రమశిక్షణతో చదువుకుంటూ రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను జీవితంలో తొలిమెట్టుగా భావించి మంచి మార్కులు సాధించాలని విద్యార్థినీలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ ప్రతినిధులు, సహాయక మేనేజర్ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## రైతుల కళ్లలో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

### మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంఅని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నేతృ త్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'పీఎం కిసాన్ –అన్నదాత సుఖీభవ' ద్వారా ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తూ దేశంలోనే అత్యధిక భరోసానిస్తోందన్నారు. తాజాగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,670 కోట్లను నేరు గా జమ చేసి కుటుంబ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందన్నారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, డ్రోన్ సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటుతో వ్యవసాయాన్ని ఆధునీకరిస్తోందన్నారు. శుక్ర వారం'అన్నదాత–సుఖీభవ' మూడవ విడత నిధులు రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. కేంద్ర సహకారంతో అమలు అవుతున్న ఈ పథకం మూడో విడత నిధులను సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారన్నారు. మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్లో రూ.6,000 జమ చేశారన్నారు. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయన్నారు.

**ధరల స్థితి కరణతో అండగా...** ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు రూ.310 కోట్లు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. గిట్టుబాటు ధర కోసం రూ.500కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామ న్నారు. మామిడి కూడా గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బంది పడ్డారని, ప్రతి కేజీకి రూ.4లు ఇచ్చామన్నారు. పొగాకు రైతులకు రూ.200 కోట్లకు పైగా సాయం అందించామన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50వేలు, టమాటా రైతులను, కోకో రైతులను ఆదుకున్నామన్నారు. రూ.1338కోట్ల రూపాయలు నష్టపోయిన రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.గత పాలన వల్ల రాష్ట్రం అప్పుల సుడిగుండంలో నెట్టబడిందని విమర్శించారు. పెట్టు బడులు పెట్టేవారు కూడా రాలేదన్నారు. ఈ 20 నెలల్లో ఒక్కో అడుగు ముందుకు వేసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ముందుకెళ్తున్నాం. 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే రైతుల ఖాతాలో కూటమి ప్రభుత్వం డబ్బులు వేస్తూ ఉందన్నారు.



# ఈ ఆలయం నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించా : ఎమ్మెల్యే గురజాల

**– ఘనంగా శ్రీ సప్త కనికలమ్మ దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దొడ్డిపల్లి లోని శ్రీ సప్త కనికలమ్మ దేవాలయంలో పూజ చేసి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం మధ్యాహ్నం శ్రీ సప్త కనికలమ్మ దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. చిత్తూరుకు మంచి చేయాలని మనస్పూర్తిగా అమ్మవారిని వేడుకున్నానని.. అమ్మవారి ఆశీస్సులు, చిత్తూరు ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. దొడ్డిపల్లిలోనే ఇల్లు నిర్మించుకుంటున్నానని.. ఇకపై మా ఊరి దేవత కూడా శ్రీ సప్తగిరి కనికలమ్మేనని చెప్పారు. దొడ్డిపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. సందర్భంగా శ్రీ సప్తగిరి కనికలమ్మ దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా బాలాజీ, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, సభ్యులు గోపాలకృష్ణ, నాయకులు వెంకటేష్ యాదవ్, నళిని, తిరుకుమరన్, నాగరాజు, స్థానిక, నగర కమిటీ తెదేపా నాయకులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గ్యాస్ సరఫరాపై సమాచారం కోసం కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ .రాజేంద్రన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గ్యాస్ సరఫరా పై సందేహం ఉన్న యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందుకంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08572-242734 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చును అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ .రాజేంద్రన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల పై జిల్లా పౌరసరఫరాల అధికారి తెలియజేస్తూ చిత్తూరు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణం గానే సరఫరా కొనసాగుతుందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్యాస్ సరఫరా పై ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకొనుటకు చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ అన్ని పని దీనములో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు సంప్రదించవచ్చుని, జిల్లాలో వినియోగదారులకు తగిన విదంగా గ్యాస్ నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది . ప్రతి ఏజెన్సీ నందు తహశీల్దార్‌ను గ్యాస్ సరఫరాపై పరవేక్షణకు నియమించటం జరిగిందని, కావున ఎవ్వరూ తొందరపడి వెంటవెంటనే గ్యాస్ రెఫిల్లింగ్‌కు బుకింగ్ చేసుకోవద్దని వద్దంతలు నమ్మవద్దని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ బిల్లులో ఉన్న ధర మాత్రమే డెలివరి బాయ్‌కి చెల్లించాలని ఏ విదమైన అదనపు రుసుం చెల్లించనవసరం లేదు ఎవ్వరైన ఎక్కువ మొత్తం డిమాండ్ చేసిన యెడల పిర్యాదు చేయవచ్చు అని తెలిపియున్నారు. గ్యాస్ సిలిండర్ అక్రముగా నిల్వ చేసి కృతిమ కొరత సృష్టించే వ్యక్తులు సంస్థలపైన, డొమెస్టిక్ సిలిండర్ వాణిజ్య అవసరాల వినియోగించే సంస్థలపైన కేసులు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ యజమానులు వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా నిండు సిలిండర్లు సరఫరా చేయవలయునని పై ప్రకటనలో తెలిపారు.

# నిషేధించిన రంగు కలిపిన ఆహారం తీసుకోవద్దు

**- చిత్తూరు ఫుడ్ ఇన్స్పెక్టర్ గురు లక్ష్మి**

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఆరోగ్యానికి హానికరమైన నిషేధించిన రంగులు కలిపిన ఆహారాన్ని షాపుల్లో అమ్మకూడదని అలాగే ప్రజలు కూడా తినకూడదని చిత్తూరు ఫుడ్ ఇన్స్పెక్టర్ గురు లక్ష్మి అన్నారు. శనివారం ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తపల్లి మిట్ట పరిధిలోని షాప్ నిర్వాహకులు మరియు వినియోగదారులతో కలుషిత ఆహారం నిషేధించిన రంగులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం ఇచ్చే ముద్రించిన స్వచ్ఛమైన ఆహారం కల్తీ ఆహారం పాంప్లెట్ ను గోడ పత్రికను ఆవిష్కరించారు.. ఈ పత్రికను చూపిస్తూ కలుషిత ఆహారం రంగు మారుతుందని చూడడానికి ఆకర్షనీయంగా ఉంటుందని దీనివల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. నిషేధించిన రంగులను వివరించారు. నూనెల వినియోగంలో జాగ్రత్త వహించాలని రెండు లేక అంతకన్నా ఎక్కువసార్లు వినియోగించిన నూనెలను మాటిమాటికి వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్తులు హోల్ సేల్ వ్యాపారస్తులు హోటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణోత్సవం

**– భారీగా తరలివచ్చిన భక్తులు**



**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నగారి లోని శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో శ్రీనివాస కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులైన శ్రీనివాస స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు వేద మంత్రోచ్ఛారణ నడుమ వేద పండితులు సాంప్రదాయంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కల్యాణ మహోత్సవ సమయంలో వేద పండితులు "ఓం శ్రీ వేంకటేశాయ నమః", "శుభమస్తు, మంగళమస్తు", "లక్ష్మీ కళ్యాణం వైభోగమే, శ్రీనివాస కళ్యాణం వైభోగమే" వంటి మంత్రోచ్ఛారణలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంగళసూత్రధారణ, తలంబ్రాలు, మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. హిందూ సంప్రదాయానికి అనుగుణంగా పుణ్యావచనం, విశ్వక్సేన పూజ, మాలల మార్పిడి మంగళ సూత్రధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి దివ్య కల్యాణాన్ని దర్శించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని పూలతో అందంగా అలంకరించగా "గోవిందా గోవిందా" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. శ్రీనివాస కల్యాణోత్సవాన్ని దర్శించడం ద్వారా కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం, సౌభాగ్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. తిరుమలకు వెళ్లలేని భక్తులకు స్వామివారి దివ్య కల్యాణాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని,

# ముఖ్యమంత్రికి పెళ్లి పత్రిక అందించిన రోహిత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడును విజయవాడలో 12వ క్లస్టర్ ఇంచార్జ్ ఎం.రోహిత్ మర్యాదపూర్వకంగా కలిశారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని 12వ క్లస్టర్ ఇంచార్జ్ ఎం.రోహిత్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ నెల 25 న పెళ్లికి వచ్చి తమను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందించారు. తన ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుందని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రోహిత్ పెళ్లికి శుభాకాంక్షలు తెలియజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వేడి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి దంపతులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నూతన గృహప్రవేశం శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. శనివారం ప్రముఖులు ఊరందురు గ్రామానికి వచ్చారు. ఊరందురు గ్రామంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి హాజరై ఎమ్మెల్యే దంపతులకు శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ మోడరన్ పెయింటింగ్ కళాకారుడు మొర్కొండ చంద్రశేఖర్ వేసిన పెయింటింగ్‌ను ఎమ్మెల్యే దంపతులకు బహుకరించి నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పెయింటింగ్ బాగుందని అభినందనలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నీ కలిసి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, శ్రీకాళహస్తి మండలం, రేణిగుంట మండలం, తొట్టంబేడు మండలం, శ్రీకాళహస్తి పట్టణం మండల పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్ నాయుడు, రావిళ్ళ మునిరాజా నాయుడు, అత్యంతల కృష్ణ యాదవ్, పి నాగరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నేత నాగమల్లి దుర్గాప్రసాద్, మైనార్టీ నాయకులు షాకీర్ ఆలీ, తెలుగుదేశం నేతలు ఉమేష్ రావు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొల్లినేని జగన్నాథం నాయుడు, బిజెపి నేతలు కోలా ఆనంద్, జనసేన పార్టీ నాయకులు, సిపిఐ, సిపిఎం నాయకులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు పార్టీలకు అతీతంగా హాజరై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు.





# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం శ్రీవారి విఐపి విరామ సమయంలో మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి విడుదల రజిని, తెలంగాణ డిజి సివి ఆనంద్, వైకాపా ఎమ్మెల్సీ కళ్యాణి లు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# ఆల్ ది బెస్ట్..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈ నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు గత నెల రోజుల నుంచి కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు సమీపంలోని పోలీస్టేషన్లకు వారం రోజుల ముందే పశ్నాపత్రాలు చేరుకోవడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. జిల్లాలోని 179 పరీక్షా కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాటు, జంబ్లింగ్ విధానంలో విద్యార్థులకు కేటాయించిన ఎగ్జామ్ సెంటర్లలో త్రాగునీటి సౌకర్యం, సీటింగ్ సర్దుబాటు, ఇన్విజిలేటర్ల నియామకం, కస్టోడియన్స్, ఛీఫ్ సూపరింటెండెంట్స్, స్పెషల్ ఆఫీసుర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి విధుల కేటాయించారు. దీంతో పాటు పరీక్ష కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసేందుకు జిల్లా పోలీసు అధికారులతో చర్చించి చర్యలు చేపట్టారు. విద్యుత్కు ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో చర్చించి సమన్వయం చేసుకున్నారు.

**పరీక్షలకు సర్వం సిద్ధం...** జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్న పది పబ్లిక్ పరీక్షలకు సర్వ సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరీక్షల ఏర్పాట్లుపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలోని 179 పరీక్షా కేంద్రాలకు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులకు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో వైద్య శిభిరాలు ఏర్పాటుతో పాటు మౌళిక వసతులు పక్కాగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు పూర్తిగా

### జిల్లా సమాచారం

పరీక్షా కేంద్రాలు - 179
హాజరుకానున్న విద్యార్థులు - 31,334
రెగ్యులర్ విద్యార్థులు - 29165
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు - 14432
ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు - 12226
పరీక్షలకు హాజరుకానున్న బాలురు - 14027
బాలికలు-12631
ఓపన్ స్కూల్ విద్యార్థులు - 991
సప్లమెంటరీ విద్యార్థులు - 1178
ఇన్విజిలేటర్లు - 1535
కస్టోడియన్లు, స్పెషల్ ఆఫీసర్లు - 219
సిట్టింగ్ స్కాడ్స్ - 30, ఫ్లైయింగ్ స్కాడ్స్ -6
సమస్యాత్మక పరీక్ష కేంద్రాలు - 8
పరీక్షా సమయం: 9.30 నుంచి 12.45గంటల వరకు
పరీక్షలు జరగనున్న తేదీలు- ఈనెల 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు
స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ ఏప్రిల్ 4 నుంచి 13వరకు



మూసివేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, మాస్కో ఫియింగ్, మాల్ ప్రాక్టీస్‌కు ఎటువంటి అవకాశం ఉండదని తెలిపారు. జిల్లాలో 8 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి సీసీకెమెరాల నిఘా నీడలు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందే హాజరుకావాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు సైతం అప్రమతం గాఎగ్జామినేషన్ వివరాలు అందులో ఉంటాయని చెప్పారు.

**చేయి ఎత్తితే బస్సు ఆపాల్సిందే**

జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సోమవారంనుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులకు రవాణాశాఖ అండగా నిలబడింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థి రోడ్డుపై నిలబడి హాల్టికెట్టు చూపించి చేయి ఎత్తిన చోట డ్రైవర్లు బస్సులు ఆపాలని ఆదేశించారు. ఈ మేరకు రవాణాశాఖకు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**సమస్య తలెత్తితే ఫిర్యాదు చేయండి...** పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా తల్లిదండ్రులు, విద్యార్థులకు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ సమస్యలను 7842641323 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా విద్యాశాకాధికారులు సూచించారు.

### తల్లిదండ్రులకు పరీక్షా కాలమే...!

పది పరీక్షలు ఆసన్నమవుతున్నాయంటే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పరీక్షా కాలంగా ఉంటుంది. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఒత్తిడికి లోను కాకుండా వారితో సంభాషిస్తూ ఉత్తేజ పరచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. తల్లిదండ్రులు వెన్నుతట్టి ప్రోత్సహిస్తేనే విద్యార్థులలో భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొగలడు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో పరీక్షల ఒత్తిళ్లను అధిగమించాలి. బాగా చదివిన విద్యార్థులు కూడా భయం, ఆందోళన, నిద్రలేమి, ఇతరులతో పోల్చుకోవడం వల్ల ఒత్తిడికి గురవుతారు. దీంతో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి క్షీణించి సామర్థం దెబ్బతింటుంది. ఇలాంటి వారిలో నిరాశ, నిస్పృహ కన్పిస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థులు తగినంత నిద్ర సమతుల ఆహారం తీసుకోవాలి. ధ్యానం, విశ్రాంతి, శ్వాస ప్రక్రియల ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు.



**ఎస్వీ సుధాకర్ రెడ్డి,**
**కౌన్సెలింగ్ సైకాలజిస్ట్**

## ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులుకు రూ.6 కోట్లు శఠగోపం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** 2020 నుంచి 2024 సంవత్సరం వరకు 4 సంవత్సరాలు పాటు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖలలో వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కుప్పంలో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జి.రవి అనే ప్రధాన ఉపాధ్యాయుడు తనభార్య. సంగీత వైకాపా పదవిని అడ్డం పెట్టుకొని బిఎస్సి నర్సింగ్ చేసిన నిరుద్యోగులను గుర్తించి వారి వివరాలు సేకరించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలైంది అంటే నీటిపికేషన్ చూపించి అప్పటి డియం అండ్ హెచ్ఓ పేర్లు చెప్పి, అలాగే పలు ప్రభుత్వ శాఖలలో వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులు నుంచి సుమారు రూ.6కోట్లు వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో ఒక ప్రధాన ఉపాధ్యాయుడిగా ఉండి విద్యార్థులకు విద్య నేర్పడంతోపాటు పలు ప్రభుత్వశాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కోట్లురూపాయలు తీసుకొని మోసం చేసినట్లు భాదితులు ఆరోపించారు. చిత్తూరు, తిరుపతి అన్నయ్య వంటి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ లో ఎ ఎన్ ఎంజిఎన్ఎం, బిఎస్సి నర్సింగ్‌వంటి పోస్టులులతో పాటు పలు శాఖలలో ప్రభుత్వఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మదనపల్లి, పీలేరు, సోమల, సదుం, తిరుపతి, చిత్తూరు వంటి ప్రాంతాలలో సుమారు 600మంది నిరుద్యోగులను గుర్తించి ఒక్కొక్క నిరుద్యోగి నుంచి ఒక లక్ష రూపాయలు మొత్తం రూ.6కోట్లు వరకు వసూళ్ళుచేసుకొని నిరుద్యోగులకు శఠగోపం పెట్టినట్లు సమాచారం. ఉదాహరణకు అన్నయ్య జిల్లా సదుంకు చెందిన మలిశెట్టి గురుమూర్తి (కౌశిక్ చిన్నా) ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో 6 లక్షలు రూపాయలు వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలు పేర్లుతో ప్రధాన ఉపాధ్యాయుడు జి.రవి,అతని భార్య జి.సంగీత( వైసిపి లీడర్) జి.రవి ప్రధాన ఉపాధ్యాయుడు కారు డ్రైవర్ వంటి ముగ్గరి పేర్లుతో 6లక్షల40 వేలు రూపాయలు ఫోన్‌పే ద్వారా పంపినట్లు మలిశెట్టి గురుమూర్తి (చిన్నా)మేజర్‌న్యూస్‌కు తెలిపాడు. నాతో పాటు చాలా మంది నిరుద్యోగ యువతీ యువకులు నుంచి కూడా లక్షలు రూపాయలు ప్రధానోపాధ్యాయుడు జి.రవి, అతని భార్య జి.సంగీతలు లక్షలు రూపాయలు ప్రభుత్వ ఉద్యోగాలు పేర్లుతో వసూళ్ళు చేసుకొని మోసం చేయడమే కాకుండా కనీసం ఫోన్ చేస్తే కూడా ఫోన్ తీసి సమాధానం చెప్పడంలేదని భాదితులు ఆవేదన చెందుతున్నారు. చిత్తూరు, అన్నయ్య, తిరుపతి వంటి జిల్లా డి.ఎం అండ్ హెచ్ఓలు మాకు మంచి పరిచయాలు ఉంది వారి ద్వారా నేను వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు తీసి ఇస్తానని అలాగే పలు ప్రభుత్వ శాఖలలో కూడా మాకు మంచి పరిచయాలు ఉన్నాయి.మేము చెప్పిందే ప్రభుత్వ అధికార్లు వింటారని లక్షలు రూపాయలు వసూళ్ళు చేసుకొని 5 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వ ఉద్యోగాలు తీసి ఇవ్వకుండా ఈరోజు రేపు జాయినింగ్ రిపోర్టు వస్తోందని కాలం చెల్లుస్తూ వాయిదాలు వేస్తూ మోసం చేస్తున్నారు అని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుప్పం, మదనపల్లి సదుం,సోమల వంటిప్రాంతాలకు చెందిన. ప్రభుత్వ ఉద్యోగులు పేరుతో డబ్బులు ఇచ్చి మోసక పోయిన నిరుద్యోగులు తమగోడు ఎవ్వరికీ చెప్పుకోవాలని అర్థం కాక దిక్కు తోచని పరిస్థితిలో పడి ఉన్నామని పలువురు భాదితులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తారని నమ్మి ప్రవేటు వడ్డీ వ్యాపారుల వద్ద 10 రూపాయలు వడ్డీతో కొందరు ఉన్న భాగారునగలు తకట్టుపెట్టి, మరికొందరు భూములు అమ్మి లక్షలు రూపాయలు ప్రభుత్వ ఉద్యోగం వస్తోందని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జి.రవికి ఇచ్చి మొసకపోయామని కొందరు బాధితులు ఆందోళన చెందుతున్నారు. 2020 నుంచి 2024 సంవత్సరం వరకు నాల్గు సంవత్సరాలు పాటు నిరుద్యోగులు నుంచి అక్రమంగా వసూళ్ళు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు జి రవిని ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వకుంటే డబ్బులను తిరిగి ఇవ్వాలని అడిగితే రౌడీలను పెట్టి సంపుతామని బెదిరిస్తున్నారని తెలిసింది. మేము ఇచ్చేది లేదు మీకు దిక్కున్న చోట చెప్పుకోండని అసభ్యకరంగా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతోఅక్రమంగా నిరుద్యోగులనుంచి వసూళ్ళు చేసిన కోట్లరూపాయలతో కుప్పంలోనే కాకుండా తిరుపతి, బెంగళూరు, చిత్తూరు, మదనపల్లి వంటి ప్రాంతాలలో బినామీ పేర్లతో అక్రమ ఆస్తులు ఉన్నట్లు సమాచారం. అందుకు కుప్పం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతి,యువకులు నుంచి ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతా అక్రమంగా కోట్లు రూపాయలు వసూళ్ళు చేసిన జి రవి అతని భార్య జి.సంగీతలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రికి, రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్‌కి, డిజిపికి, రాష్ట్ర పోలీసు శాఖ కమిషనర్‌కి, రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేస్తున్నట్లు కొందరు బాధితులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూళ్ళు చేసిన కుప్పం ప్రభుత్వ పాఠాశాలలో ప్రధాన ఉపఫ్యాయుడు జి.రవి, అతని భార్య జి.సంగీతలపై సంభందిత పోలీసు శాఖ అధికార్లు సమగ్రమైన విచారణ జరిపి. ప్రధాన ఉపాధ్యాయుడు జి.రవి, అతని భార్య జి.సంగీతలకు సంభందించిన బ్యాంకులు ఖాతాలు ను స్టేట్‌మెంట్, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి ఆర్థిక లావాదేవీల స్టేట్ మెంట్‌ను 2020 నుంచి 2024 వరకు పరిశీలిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగు సూచిన తరువాత తగు చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలానిపలువురు బాధితులు కోరుతున్నారు.

### ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో మాకౌంట్లో నగదు వేసినా తిరిగి పంపించాం

**ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులు నుంచి నగదు వసూళ్ళు చేయలేదు.. ఆరోపణలు అవాస్తవం ప్రధానోపాధ్యాయులు జి.రవి**

2019 నుంచి 2024 సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో నిరుద్యో గులు నుంచి కోట్లు రూపా యలు వసూళ్ళు చేసిన ఆరోపణలపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రవిని మేజర్‌న్యూస్ వివరణ కోరగా నా అకౌంట్‌లోకి నగదు, నా భార్య



కొందరు నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యో గం ఇప్పించమని నా కౌంట్లోకి నగదు వేశారు. అయితే ఉద్యోగాలు రాకపోవడం కారణంగా తిరిగి వారి ఖాతాలోకి పంపించడం జరిగిందని కుప్పం ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు జి.రవి సృష్టం చేశారు. అయితే మేము ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో ఎలాంటి నగదు నిరుద్యోగులు నుంచి వసూళ్ళు చేయలేదని తెలిపారు.

## డీయూ వీసీగా చిన్న మల్లయ్య లక్కినేని నియామకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాల



యానికి కొత్త వైస్ చాన్సలర్‌ను నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైద రాబాద్ విశ్వవిద్యాలయంలో డెవలప్ మెంట్ ఎకనామి క్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న చిన్న మల్లయ్య లక్కినేనిని వీసీగా నియమించారు.ఈయన పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయ చట్టం-1997 ప్రకారం గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ అయిన ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నియామకాన్ని ఆమోదిం చారు. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ జీవో ఎంఎస్ నం.6ను విడుదల చేసింది. నియామకానికి సంబంధిం చిన నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురిం చనున్నారు.

## ప్రశాంతంగా సివిక్స్ పేపర్-1

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 84 కేంద్రాలలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ సివిక్స్ పేపర్-1 ప్రశాంతంగా జరిగిందని ఆర్ఎఓ జి.రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సివిక్స్ పరీక్షకు జిల్లాలో 4885మందికి గాను 4540మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని,, 345 మంది గైర్హాజరైనట్లు తెలియజేశారు. అలాగే సోమవారం సెకండ్ఇయర్ విద్యార్థులకు మోడర్న్ లాంగ్వేజ్ పేపర్-2తో పాటు జాగ్రఫీ పేపర్ పేపర్-2 పరీక్ష జరగనుందని తెలిపారు.

## వేద బ్రాహ్మణులకు పంచాంగం, వస్త్రద్వావ వితరణ

14సీటీఆర్04, 05



కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం పట్టణంలోని పాతపేటలో నెలకొన్న శ్రీ ప్రసన్న సోమేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఎం.ప్రభాకర్ స్వర్గీయ ఎం.పీ లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులకు పంచాంగం,వస్త్రద్వావ వితరణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు చేసి..అర్చకులు వేదాస్వీరణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ప్రియా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సుధీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కేశవదాసులు హజురయ్యారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు బాబు స్వామి, సోము స్వామి, నాయకులు గోపీనాథ్, ఆర్.ఆర్.రవి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికిశనివారం విశేష పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలను నిర్వహించారు..స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలుతో పాటు అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## శనీశ్వర స్వామి అభిషేకం





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ శనీశ్వర స్వామికి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు, తైలాభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణం ప్రజలు పాల్గొన్నారు.

## 16న వాహనాలు వేలం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం నందు వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను ఈనెల 16వ తేదీ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్ డెంట్ కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తామని, ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు, ధరావత్తు రుసుమం చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## యూత్ ఫెస్టులో ఎస్పీఎంవివి విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చెన్నైలోని సత్య భామ యూనివర్సిటీ వేదికగా ఈనెల 10 నుంచి 14 వరకు జరిగిన నేషనల్ యూత్ ఫెస్ట్–2026లో తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయిలో రాణించి వివిధ విభాగాలలో మొదటి ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇందులో మైమ్ విభాగంలో తెలుగు విభాగానికి చెందిన ప్రత్యూష , ప్రనూష, ఎల్.ఎల్.బి కి చెందిన మీనా, భానుశ్రీ, బీటెక్ విద్యార్థినులు త్రివేణి, తేజశ్రీ, కావ్య వీరికి రెండవ బహుమతి లభించగా, రంగోలీలో నాలుగవ బహుమతి బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న కె.యామిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం పరిస్థితిలో ప్రతిభ చూపిన విద్యార్థులను వైస్ ఛాన్సులర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఉషా,కల్చరల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.ఎన్.ఎస్.శైలేశ్వరీ అభినందించారు.

## యూత్ ఫెస్ట్‌లో ఎస్వీయూ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** చెన్నై సత్యభామ యూనివర్సిటీ వేదికగా ఈనెల 10 వతేదీ నుంచి శనివారం వరకు జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్–2026లో ఎస్వీయూ విద్యార్థులు అసమాన ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంతో పాటు నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, ఎస్వీయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ బీవీ మురళీధర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన యూత్ ఫెస్టో దేశవ్యాప్తంగా 153 యూనివర్సిటీల నుంచి విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో జరిగిన 28 విభాగాలలో ఎస్వీయూ విద్యార్థులు మూడు ప్రధాన బహుమతులు కైవసం చేసుకున్నారని చెప్పారు. ఇందులో విద్యార్థి ప్రదీప్ క్లాసికల్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, క్లైవ్ మోడలింగ్లో కే తేజ మూడవ స్థానంలో నిలిచారని, అలాగే రంగోలి విభాగంలో వీరాంజలి నాల్గొవ స్థానంలో నిలిచారని తెలిపారు. ప్రతిభ చూపి వర్సిటీ పేరుప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన విద్యార్థులను ఘనంగా అభినందించారు.

# పంటల శరీర ధర్మ శాస్త్ర సదస్సు ప్రారంభం

**– ఉద్యాన పంటల పురోగతిలో ధర్మశాస్త్రపు బలమైన పాత్ర**

**– పలువురు వక్తలు అభిప్రాయం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని ఎస్వి వ్యవసాయ కళాశాలలో పంటల శరీర ధర్మ శాస్త్ర విభాగపు 33వ వార్షిక సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా తిరుపతి సెల్వి కల్చర్, బయోటెక్నాలజీ విభాగపు అధికారి డా.బబిత, గౌరవ అతిథులుగా అసోసియేట్ డీన్ డా.ఎం.రెడ్డి శేఖర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ డా.వి సుమతి, విశ్వవిద్యాలయ విభాగాధిపతి అధ్యక్షులుగా డా.సి.హెచ్. ముకుందరావు, విశ్రాంత అధ్యాపకులు డా.బి. గోపాల్ సింగ్, డా.రవిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన పంటల పురోగతిలో పంటల శరీర ధర్మశాస్త్రపు బలమైన పాత్ర అనే అంశంపై బెంగళూరులోని జీ.కే.వి.కే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డా.నటరాజ్ ప్రత్యేకంగా ప్రసంగించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త 'వ్యవసాయ రంగంలో పంటలు ధర్మశాస్త్ర విద్యార్థుల ఉపాధి అవకాశాలు అనే అంశంపై డాక్టర్ రాజయ్య మాట్లాడారు. గోపాల్ సింగ్ రచించిన బహుళార్థ సార్థక పరీక్ష ప్రశ్నావళి నిర్మాణము, నిబంధనలు అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. విశ్వావిద్యాలయ మాజీ రిజిస్ట్రార్, డీన్ డాక్టర్ పి.సుధాకర్, డా.విజయకుమార్, డాక్టర్ లోహిదాస్, డా.డి.పద్మజ, డా.సంతోష్ నాయక్, డా.నిర్మలకుమార్, పలువురు బిఎస్సి వ్యవసాయ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ అధ్యాపకులు, ప్రొఫెసర్ జయశంకర్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ముగిసిన త్రిభాషా సమాచార సాంకేతిక పదకోశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, తెలుగు అధ్యయన శాఖ, శాస్త్ర వైజ్ఞానిక పరిభాషా కమీషన్, ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన త్రిభాషా సమాచార సాంకేతిక పదకోశం నిపుణుల సలహా సంఘ సమీక్ష సమావేశం శనివారం ముగిసింది. ఈ సమావేశంలో పదిమంది నిపుణులు కలిసి 2822 పదాలకు సమానార్థకాలను ఖరారు చేశారు.



సమన్వయకర్త ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలో రూపకల్పన చేసిన సిఎస్టిటిని అభినందించారు. తెలుగు అధ్యయన శాఖలో జరగడం గర్వ కారణమని పేర్కొన్నారు. విశిష్ఠ అతిథిగా విచ్చేసిన దీపక్ కుమార్ మాట్లాడుతూ ఇంత సమర్థవంతంగా నిర్వహించిన తెలుగు శాఖను అభినందించారు. ఈ 2822 పదాలను ఈ – బుక్ రూపంలో తొందరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్య కేశవమూర్తి, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రఘు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డాక్టర్ భుజంగారెడ్డి, పద్మావతి మహిళా వర్సిటీ డాక్టర్ ముత్తులక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్.వై.సుభాషిణి, జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం డాక్టర్ నాగలక్ష్మి, సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. డి.యువశ్రీ, డాక్టర్.బి.లక్ష్మీ ప్రియ, పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కుప్పంలో మెగా కంటి వైద్య శిబిరం

**– 20 మందిని ఉచిత శస్త్ర చికిత్సకు ఎంపిక**



**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో పిఇఎస్ ఆసుపత్రి వైద్య బృందం పర్యవేక్షణలో కుప్పంలో మెగా కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు తగ్గిన వారిని గుర్తించి, అవసరమైన వారికి శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించుకోవాలని సిఫార్సు చేశారు. స్వల్పంగా చూపు సమస్యలు ఉన్న వారికి కంటి అద్దాలు ఉపయోగించాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ ఛైర్పర్సన్ ఒ అడ్వైసర్ మహేష్ అంబా మరియు ప్రెసిడెంట్ డా. సుదర్శన్ మాట్లాడుతూ, వృద్ధులకు కంటి చూపు ఎంతో ముఖ్యమని తెలిపారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి సమస్యలు సాధారణంగా వస్తాయని, అందుకే తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరానికి 110 మంది ప్రాథమిక పరీక్షలు జరగగా 20 మందిని ఉచిత శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ , వైస్ ప్రెసిడెంట్ సెల్వం, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ చరణ్, సభ్యులు జయరాం నాయుడు,డా. కృష్ణమూర్తి, నాగరాజు, సతీష్, డా. వరదరాజులు, కె ఇసి ఎన్ ఎస్ఎస్ కో – ఆర్డినేటర్ అనిల్, ఎల్ఇఓ క్లబ్ విద్యార్థులు, పిఇఎస్ ఆసుపత్రి వైద్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## రెండు మోటారు సైకిళ్లు ఢీ... ఒకరు పరిస్థితి విషమం

**– మరొకరికి గాయాలు**



**పూతలపట్టు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వద్ద అతివేగంతో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి అందులో ఒకరు పరిస్థితి విషమం మరొకరు పరిస్థితి గాయాలైనట్టు స్థానికులు చెబుతున్నారు వేల్కూర్ కు చెందిన విజయం కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు తన మిత్రుడు ద్విచక్ర వాహనంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వస్తుండగా కళాశాల వద్ద ఎదురుగా ద్విచక్ర వస్తున్న తరుణంలో ప్రమాదం చోటుచేసుకుంది దీంతో హేమంత్ కు తలకు తీవ్రంగ గాయపడడం వలన సృహ కోల్పోయాడు స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేయగా సకాలం లో రాకపోవడంతో గాయపడిన వారిని ఆటో సాయంతో ఆర్ వి ఎస్ హాస్పిటల్ కి తరలించారు.



## హోటళ్ల పై తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు పట్టణంలోని పలు హోటల్లు, బేకరీలు, టీ షాపులలో తాసిల్దార్ ఇన్బనాధన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇంటి నివాసాలకు వాడే సిలిండర్లను హోటల్లో, బేకరీలు, టీ స్టాళ్లలో వంటకు ఉపయోగించే సిలిండర్లు వాడుతున్నారనే సమాచారం తాసిల్దార్ కార్యాలయానికి రావడంతో శనివారం సాయంకాలం తాసిల్దార్ ఇన్బనాదం దాడులు నిర్వహించారు. ఇందులో నాలుగు సిలిండర్ లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. హోటళ్లలో, బేకరీలలో, టి స్టాళ్లలో ఎవరైనా నివాసాలకు ఉపయోగించే సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## రేపు ఉగాది కవి సమ్మేళనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ, ఈ తరం కవితా వేదిక సంయుక్తంగా ఆధ్వర్యంలో సోమవారం వర్సిటీ సెనేట్ హాల్లో ఉగాది కవి సమ్మేళనం, కోలాట ప్రదర్శన నిర్వహించనున్నారు. ఉగాది సందర్భంగా విద్యార్థులకు పద్య పఠనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, పుస్తక బహుమతులను ప్రదానం చేయనున్నట్లు విభాగాధిపతి ప్రొఫెసర్ రాజేశ్వరమ్మ తెలిపారు.

## వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ సక్రమంగా జరగాలి




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలని భారత్ గ్యాస్ ఏజెన్సీని తహసిల్దార్ బాబు ఆదేశించారు. శనివారం మండలంలోని చవట గుంటలో ఉన్న వాణి భారత్ గ్యాస్ ఏజెన్సీ ని తహసీల్దార్ బాబు తనిఖీ చేశారు. గ్యాస్ వినియోగదారులు బుక్ చేసిన వారికి సీనియారిటీ ప్రకారం సిలిండర్లను పంపిణీ చేయాలన్నారు. వంటగ్యాస్ సిలిండర్లను హోటల్ మరియు ఇతర కార్యక్రమాలకు పంపిణీ చేస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు. అనంతరం గ్యాస్ గోడౌన్ నుతాసిల్దార్ తనిఖీ చేశారు. ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లకొరత లేకుండా పంపిణీ చేస్తోందని,వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## రామిగానిపల్లి హెచ్‌పీ గ్యాస్ తనిఖీ




**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామి గాని పల్లి వద్ద ఉన్న హెచ్పీ గ్యాస్ ను శనివారం తాసిల్దార్ ప్రకాష్ బాబు తనిఖీ చేశారు గ్యాస్ బుక్ చేసిన 48 గంటల్లో డీలర్లకు అందజేయాలని తెలిపారు మండలంలో గ్యాస్ కొరత లేదని గ్యాస్ బుక్ చేసిన 48 గంటల్లో మీ ఇంటి వద్దకు గ్యాస్ వస్తుందని తాసిల్దార్ విలేకరులకు తెలిపారు హోటల్ బేకరీలు ఇతర షాపులకు కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని అలాకాకుండా వేరే సిలిండర్ వాడితే వారిపై కఠిన చర్యలు తప్పదని ఆయన తెలిపారు సిలిండర్లు బ్లాక్లో అధికంగాకు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్ మంజునాథ్ రెడ్డి వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** వేసవికాలం ప్రారంభ మైంది ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పూతలపట్టు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం పూతలపట్టులో ఆయన ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఎండలు మండిపోతున్న దృశ్య రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు గొర్రెల కాపరులు ఉదయం 10 గంటలకల్లా వారి పనులు ముగించుకొని గృహాలకు చేరుకోవాలని అన్నారు. తిరిగి సాయంత్రం ఐదు గంటల తర్వాతే పొలం పనులకు వెళ్లాలని అత్యవసరమైతే తప్ప మిగిలిన సమయాల్లో ఎండలో ఉండరాదు అన్నారు. ఎక్కువ అస్వస్థత గురైతే 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేదా కొత్తకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తరలిస్తే అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి అధిక వేడిలో ఎలాంటి పనులకు ఎల్ల రాదని కమ్యూనిటీ హెల్త్ ఆపీసర్ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పద్మమ్మ, విజయ పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కలిసి రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం. అన్నదాతలకు అండగా నిలుస్తున్నదని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు.



గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ నిన్నటి రోజు 'అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకంలో భాగంగా మూడో విడతగా అన్న దాతల ఖాతాలలో రూ.6000 లు జమతో రైతన్న కుటుంబాల్లో ఉగాది ఆనందం వెల్లివిరిసిందని, మూడో విడతగా రూ.6,000 జమతో సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం పూర్తి చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం ఆనందదాయకం అని హర్షం వ్యక్తం చేస్తూ, ఈరోజు శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలో ఉన్న పంట పొలాల్లో నిల్చుని ప్రధాని, సియం, డిప్యూటీ సియం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకం కింద 2025--26 సంవత్సరానికి రైతు సోదర సోదరీమణులకు మొత్తంగా రూ.8,985.41 కోట్లు అందుతున్నాయి.ఇందులో రాష్ట్ర వాటాగా రూ.6,560.18 కోట్లు, కేంద్ర వాటాగా రూ.2,425.23 కోట్లు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్ళూరుపేటలో పోలీసుల ముమ్మర తనిఖీలు: పల్సర్ బైక్ స్వాధీనం

**సూళ్ళూరుపేట మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో శనివారం పోలీసులు భారీ ఎత్తున 'కార్డన్ సెర్చ్' (తనిఖీలు) నిర్వహించారు. సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మన్నారు పోలూరు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు.

**ప్రతి ఇంటిని జల్లెడ పట్టిన పోలీసులు:** మన్నారు పోలూరు గ్రామంలో తెల్లవారుజాము నుంచే పోలీసులు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, సరైన పత్రాలు లేని వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అనంతరం రైల్వే స్టేషన్లో కూడ ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల బ్యాగులను సోదా చేయడంతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాల్లో పార్క్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో గతంలో చోరీకి గురైన ఒక 'పల్సర్' బైక్ రైల్వే స్టేషన్ ఆవరణలో దొరికినట్లు పోలీసులు గుర్తించి, దానిని స్వాధీనం చేసుకున్నారు.



శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని ' ప్రజలు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో సూళ్ళూరుపేట ఎస్సై అజయ్ కుమార్, తడ ఎస్సై కొండప్ప నాయుడు, దొరవారి సత్రం ఎస్సై జీవ చౌదరి, ఓజిలి ఎస్సై శ్రీకాంత్,, 35 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఉమాపతి పై దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు డిమాండ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగు తమ్ముళ్లు అధికారాన్ని అడ్డు పెట్టుకొని భూ దందాలకు, దురాక్రమాలకు పాల్పడుతున్నారని దీనినెత్తి చూపిన సూర్య పత్రిక రిపోర్టర్ ఉమాపతిపై దాడికిపాల్ప డటం దుర్మార్గమని తక్షణమే వారిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ ఉమాపతిని శనివారం ఆయన పరామర్శించారు. జరిగిన సంఘటన కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ జర్నలిస్టుగా అధికార పార్టీ భూ కబ్జాలను పత్రికలో బయట పెట్టినందుకు ఆయనపై తెలుగు తమ్ముళ్లు మూకుమ్మడిగా దాడి చేయడం, కెమెరాలను ధ్వంసం చేయడం అనైతికం ప్రజాస్వానికమన్నారు. గత వైసిపి ప్రభుత్వం సైతం భూ కబ్జాలు దందాలకు పాల్పడి ప్రజాగ్రహానికి గురిని విషయం అధికార పార్టీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టుపై దాడి చేసినవారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరులని తెలిసి పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. చివరకు ఈ సంఘటనపై ఎమ్మెల్యే కూడా స్పందించకపోవడం దారుణం అన్నారు. వెంటనే జర్నలిస్ట్ ఉమాపతి పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, బాధితుడికి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని, ధ్వంసం చేసిన కెమెరాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ప్రాణదాతకు సన్మానం.. ఏఐబిఎస్‌పి

**పలమనేరు మేజర్ న్యూస్ :** తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమరాజుకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు ఏఐబిఎస్పి రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి. మునిరత్నం,మణి, సరస్వతి, చంద్ర మాట్లాడుతూ పెద్దపంజాణి మండలం గోను మాకులపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడని, గంగవరం మండలం నాలుగు రోడ్ల వద్ద ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపడుతుండగా జనరేటర్ అకస్మాత్తుగా ఆన్ కావడంతో మహేంద్ర షాక్కు గురై అక్కడే కుప్పకూలిపోయాడని తెలిపారు. అటువైపు వెళు తున్న మానవ హక్కుల నాయకులు సోమరాజు విషయం తెలుసుకొని అక్కడకు చేరుకున్నారు. అతన్ని కాపాడ్డానికి ఎవరు సాహసించ లేకపోవడంతో ప్రాణానికి తెగించి కొయ్యలతో బాధితుడు వేలాడుతున్న కరెంట్ ఎగ్జిఫీజులను తొలగించాడు. అనంతరం సోమరాజు కరెంటు స్తంభం పైకి ఎక్కి చాకచక్యంగా మహేంద్రను కిందకి దింపి ఇతరుల సహాయముతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. అతను చేసిన సాహసాన్ని గుర్తించిన ఏఐబిఎస్పి నాయకులు సోమరాజును అభినందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం.సుబ్రమణ్యం, అమానుల్లా, సాంబశివ, ఆనంద్, బుజ్జి, శివన్న, రాజు, సూర, శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలత్‌లో 869 కేసులు పరిష్కారం

**పలమనేరు మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ ఆదాలత్ అనేది కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ అనేది ఇరువర్గాల కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టు నిర్ణయించిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇద్దరు పార్టీలు సమానంగా గెలుపొందినట్లు అవార్డును పొందవచ్చు అని తెలిపారు. ఈ యొక్క అవార్డు కాపీలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానం అని తెలిపారు. కావున ఇరువర్గ పార్టీలు రాజమార్గమే రాజీమార్గంగా ఎన్నుకొని కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 869 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 08, క్రిమినల్ కేసులు 834 మరియు బ్యాంక్ రికవరీ కేసులు 27. ఈ మొత్తం కేసుల రికవరీ మొత్తం రూపాయలు1 కోటి 05 లక్షల 66 వేల 702 రూపాయలు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి యం. మాధవి , సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సునీల్ రెడ్డి,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాదులు రెడ్డెప్ప శెట్టి సయ్యద్ ఇస్మాయిల్, నారాయణ రెడ్డి ఆంజనేయులు మరియు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జగదీశ్ , బ్యాంకు , పోలీస్ ఆఫీసర్లు, కోర్టు సిబ్బంది మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక నరసింహ తీర్థం రోడ్డులోని ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో అరవింద్ ఐ హాస్పిటల్ చే కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా పెన్షనర్లు ఇచ్చేసి కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్.శంకర్ మాట్లాడుతూ..ప్రతినెల రెండవ శనివారం రోజున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి సభ్యులు ఉపయోగించుకోవాలని కోరారు. తర్వాత లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ద్వారా వివిధ రకాలైన సేవా కార్యక్రమాల్లో చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తరువాత రిటైర్డ్ ఎంప్లాయిస్ కు వారాహి రియల్ ఎస్టేట్ సంస్థ వారు భోజన సదుపాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జగన్నాథం, కేఆర్. శంకర్, ఈశ్వర్ రెడ్డి, గోపాల్, వెంకటేశం, శాంతి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి అంకురార్పణ

## నేడు పుష్పయాగం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 15న జరుగనున్న పుష్ప యాగానికి శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి 8గంటల వరకు పుణ్యాహవచనం,



మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం చేపట్టారు. మార్చి 15న ఉదయం 10 నుండి 11గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు,పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ముని శంకర్, ధనశేఖర్ పాల్గొన్నారు.



# ప్రకృతి సంపదను కొల్ల కొడుతున్నారు

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవకూరు గ్రామంలో ఉన్న ప్రకృతి సంపదను కూతమి నాయకులు కొల్ల గోడుతున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం కలవకూరు




లో అక్రమంగా ఇసుక త్రవ్వకాలను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కిలివేటి సంజీవయ్య అడ్డుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని కలవకూరు గ్రామం వద్ద స్వర్ణముఖి నదిలో డీసిల్టింగ్ పాయింట్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు సంబంధిత కాంట్రాక్టర్‌తో చేతులు కలిపి భారీ యంత్రాలతో ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టి లారీలు ట్రాక్టర్లతో చెన్నై శ్రీకాళహస్తి తిరుపతి తదితర పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు.నిబంధనల మేరకు ఇసుక పై పొర మూడడుగులు లోతు మాత్రమే రోజు వారి కూలీలతో తవ్వకాలు చేపట్టి ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో అవసరాల నిమిత్తం వినియోగించుకోవాలి. కూటమి నాయకులంతా ఒక్కటై యంత్రాలతో సుమారు 20 అడుగులు లోతు ఇసుక తవ్వకాలు చేపట్టడం, 1.50 లక్షల కోబిక్ మీటర్లు ఇసుక త్రవ్వకాలు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి ఈ ప్రాంతంలో త్రాగునీరు సాగునీరు ప్రశ్నార్ధకంగా మారింది. అక్రమ ఇసుక త్రవ్వకాలకు ఉపయోగిస్తున్న భారీ యంత్రాలను, ఇసుక అక్రమ రవాణాకు వినియోగించే లారీలను పోలీసులకు అప్పగించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారన్నారు.

# తిరుపతిలో అపోలో హాస్పిటల్ సమాచార కేంద్రం

**స్పెషల్ కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రాంత రోగులకు అధునాత వైద్య సేవలు అందించేందుకు అపోలో ఆసుపత్రి యాజమాన్యం సమాచార కేంద్రాలను ప్రారంభించినట్లు చెన్నై అపోలో న్యూరాలజీ అండ్ న్యూరోసైకియాట్రీ సీనియర్




కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్ తెలిపారు. శనివారం స్థానిక కొర్లగుంట రోడ్డులోనూ, టాటా నగర్లోనూ ప్రజల సౌకర్యార్థం సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అపోలో వైద్య సేవలు ఆధ్యాత్మిక నగరంలోని తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్ధేశంతో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి వారం శని, ఆదివారాలలో చెన్నై నుంచి నిపుణులైన అపోలో వైద్యులు సమాచార కేంద్రాలలో అందుబాటులో ఉంటారని, చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు తమ సమస్యలపై సంప్రదించాలని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు మరిన్ని వివరాలకు 9444040006, 7299050007 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో అపోలో ఆసుపత్రి థొరాసిక్ సర్జన్ డాక్టర్ అజయ్ నరసింహన్, అపోలో ప్రతినిధి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

# గ్రాంట్ అందేవరకు.. పస్తులేనా..!

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

ఎస్వీయూలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు పెన్షనర్ల పరిస్థితి దయనీయంగా మారింది. మార్చి నెల 15వ తేదీ గడుస్తున్నా వేతనాలు అందకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీతాల కోసం అదనపు గ్రాంట్ నిధుల కోసం ప్రభుత్వానికి విన్నవించామని వచ్చిన తర్వాత చెల్లిస్తామని చెబుతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఉగాది పండుగ దగ్గర పడుతున్నా అదనపు గ్రాంట్ అందే వరకూ ప్రస్తులతో పండుగ జరుపుకోవాలా... అంటూ అధికారులను నిలదీస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం వరకు వేచిస్తూమని ప్రభుత్వం నుంచి ఏలాంటి సమాచారం అందని పక్షంలో వర్సిటీ ఖాతా నుంచి వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ ఉంటుందని వర్సిటీ అధికారులకు ఉద్యోగులు తేల్చిచెప్పారు.

# శ్రీ వెంకటేశ్వర జువెలర్స్ షాపులో భారీ దోపిడి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని కచ్చేరి వీధిలోనీ శ్రీ వెంకటేశ్వర జూవెలర్స్‌లో శనివారం మధ్యాహ్నం సమ యంలో షాపులో దోపిడికి పాల్పడ్డా రు. గుర్తు తెలియ ని ఓ దుండగుడు కొనుగోలు చేస్తు న్నట్లుగా నటిస్తూ కొంతసేపు అక్కడే అటు ఇటు తిరు గుతూ అనంత రం ఒక్కసారిగా షాపు యజమాని కళ్లలో కారంపొడి చల్లి బంగారు ఆభరణాల ను దోచుకు వెల్లాడు. కారంపొడి వల్ల యజమాని కొంతసేపు ఏమీ చూడలేని పరిస్థితి ఏర్పడ డంతో దుండగుడు ఆ అవకాశాన్ని వినియోగించుకుని షాపులో ఉన్న సుమారు రూ.30లక్షల విలువైన 916హల్మార్క్ బంగారు నగలను అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో కచ్చేరి వీధి ప్రాంతంలో ఒక్క సారిగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. షాపు యజమాని, అక్కడున్న వారిని విచారించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ దుండగుడిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమ య్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీతో ఉజ్వల భవిష్యత్ : డా.ఎన్.విశ్వనాథ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పాలిసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులు పదవ తరగతి తర్వాత నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో చేరి సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల ఛైర్మన్ డా.ఎన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. పాలీసెట్, ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్షలకు వరదరాజు నగర్ లోని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో 2026 సీబీఎస్‌ఈ 10వ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉచిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డిప్లొమా పూర్తి చేసిన తర్వాత ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశముంటుందని చెప్పారు. అలాగే ఏపీఆర్‌జేసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఇంటర్ విద్యను పూర్తిగా ఉచితంగా చదివే అవకాశం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్య, వసతి సదుపాయాలు, పోటీ పరీక్షలకు బలమైన పునాది ఈ కాలేజీల్లో లభిస్తాయని పేర్కొన్నారు. గత 36 సంవత్సరాలుగా పాలిటెక్నిక్ కోచింగ్‌లో విశ్వం ఇన్స్టిట్యూట్ అద్భుత ఫలితాలు సాధించిందని, ముఖ్యంగా 2025 పాలీసెట్ ప్రవేశ పరీక్షలో జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సరైన ప్రణాళికతో ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 24 నిర్వహించబడుతుందని, దరఖాస్తులకు మార్చి 31వ తేదీ వరకు చివరి గడువు అని తెలిపారు. అలాగే ఏపీ పాలీసెట్--2026 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25, 2026న జరగనుండగా, దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 4, 2026 అని వెల్లడించారు. ఈ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం విశ్వం కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేక కోచింగ్, ప్రామాణిక స్టడీ మెటీరియల్, ప్రతిరోజు ప్రాక్టీస్ టెస్టులు, సందేహ నివృత్తి తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 86888 88802, 93999 76999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఘనంగా కార్ల మార్క్స్ వర్ధంతి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కమ్యూనిస్టు సిద్ధాంత సృష్టికర్త కారల్ మార్క్స్ 143 వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ ఏరియా కార్యదర్శి జనమల గురవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కారల్ మార్క్స్ ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శి అని, సమానత్వ సమాజం కోసం ఆయన చూపిన దారి నేటికీ ప్రాసంగికమని తెలిపారు. కార్మికులు, కూలీలు, పేద ప్రజల హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరూ మార్క్స్ సిద్ధాంతాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, స్వీట్ వండర్స్ నాయకులు మురళి , ఏఐఎస్ఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం అమలాపురం జిల్లా పాయకారావుపేట నియోజకవర్గం, వెధర్లపాలెంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు ప్రజల నుంచి విశేషమైనటువంటి స్పందన వస్తుందని వారి పోరాట ఫలితంగానే నేటి ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి కొత్త చట్టాలను మరో రెండు నెలలు వాయిదా పడిందని, నేడు కొనసాగుతున్నటువంటి ఉపాధి హామీ చట్టం ను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారని, వైయస్ షర్మిల రెడ్డి చేపడుతున్నటువంటి సభలకు అశేష జనవాహిని తండోపతండాలుగా తరలివస్తున్నారని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తద్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గంగమ్మ మొక్కుబడి తీర్చుకొన్న నారాయణప్ప



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ముద్దు బిడ్డ, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని 2024 లో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ తల్లికి తాళిబొట్టు వేస్తానని మొక్కుకున్న జరుగు పంచాయతీకి చెందిన నారాయణప్ప శనివారం 800 మిల్లి గ్రాముల బంగారు తాళిబొట్టును హుండీలో వేసి మొక్కుబడి తీర్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ , మాజీ సర్పంచ్ మహేంద్ర, స్థానికులతో కలిసి 800 మిల్లి గ్రాముల బంగారు తాళిబొట్టును హుండీలో వేసి ఆ మొక్కుబడి తీర్చుకున్నారు.వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బిఎంకే రవిచంద్రబాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జయరాం నాయుడు, వినయ్, నరేష్ కోరారు.

## చిర్రీ లిఖిత్ మృతి బాధాకరం, లిఖిత్ మృదేహానికి వైసీపీ నాయకులు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ అధినేత చిర్రి మస్తాన్ యాదవ్ కుమారుడు డాక్టర్ చిర్రి లిఖిత్ సాయి ప్రమాద శాతం యాక్సిడెంట్‌లో ఆకస్మికంగా మృతి చెందారు వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి వైఎస్ఆర్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలిగిన తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారికి కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. సంతాపం తెలిపిన వారిలో ఎం.ఆర్ మురళి యాదవ్, చిర్రి నాగేశ్వరావు యాదవ్, బాలు యాదవ్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, బుల్లెట్ జయశ్యామ, షేక్ అస్లాం, పెరుమాళ్ చౌదరి, సాగర్ బి, షర్మిల ఠాగూర్ తదితరులు సంతాపం తెలియజేశారు.



## రాబోయే రోజుల్లో జనసేన మరింత బలపడుతుంది : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు ఎన్జీఓ కాలనీలోని తన కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కాగా రుయా ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ లు సంయుక్తంగా పంపిణీ చేశారు. జనసేన పార్టీ భవిష్యత్ లో మరింత బలపడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 12ఏళ్ళ జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్నాపార్టీ బలంగా నిలబడగలిగిందని ఆయన చెప్పారు. 150 మందితో ప్రారంభమైన జనసేన 13లక్షల మంది క్రియాశీలక సభ్యులను కలిగి ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదుతో క్రియాశీలక సభ్యత్వం మరింత పెరుగుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్ళాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. డిప్యూటీ సిఎంగా పవన్ కళ్యాణ్ తన శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఎస్ కే బాబు, దూది కుమారి, శైలజ, సికే రేవతి, జనసేన పార్లమెంట్ పరిశీలకులు వెంకటేశ్వర రావు, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుభాషిణి, కీర్తన, క్రికెట్ విజయ్, సికే రవి, తిరుత్తుణి వేణుగోపాల్, ఆదం సుధాకర్ రెడ్డి, కెఎంకే లోకేష్, జేకే రాయల్, బాబ్జి, సుధాకర్, రాజేష్ ఆచ్చారి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, టౌన్ బ్యాంక్ డైరక్టర్లు అనీల్ రాయల్, వెంకటేష్, యువరాజ్ రెడ్డి, నీలాద్రి, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముళ్ల దారిలో ముందుకు నడిచి చూపించిన ధైర్య నాయకుడు పవన్ కళ్యాణ్

**– కుప్పం ఇంచార్జ్ నరేష్**
**– జనసేన లేకుండా తెలుగు రాష్ట్రాల రాజకీయాల కథ పూర్తి కాదు**





**కుప్పం, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో ఘనంగా వేడుకలును నిర్వహించారు. గుడుపల్లి మండలం చీకటిపల్లి పంచాయతీ పచార్లపల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, కాణిపాక ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, ఉద్యమి, సాధక్‌లు, అభిమానుల సమక్షంలో ఉత్సాహభరితంగా జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు కుప్పంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పచార్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఘనంగా ఎగరవేసి, కేక్ కటింగ్ చేసి, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ నరేష్ మాట్లాడుతూ "ప్రజల ఆశయాలతో ప్రారంభమైన జనసేన ఉద్యమం ఈ రోజు కోట్లాది మంది ప్రజల విశ్వాసంగా మారింది. ముళ్ల దారిలో కూడా ధైర్యంగా ముందుకు నడిచి చూపించిన నాయకుడు మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. "జనసేన పార్టీ లేకుండా తెలుగు రాష్ట్రాల రాజకీయాల చరిత్ర పూర్తి కాదు. ఈ రోజు జనసేన ఒక జ్వాలలా ప్రజల్లో వెలుగుతూ, ప్రభంజనంలా విస్తరిస్తోంది" అని అన్నారు. మహోన్నత ఆశయాల సాధన కోసం నిజాయతీ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ప్రతి కార్యకర్త నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమితో కలిసి పాల్గొని ఘన విజయం సాధించేందుకు అందరూ సమైక్యంగా పనిచేయాలి అని సూచించారు. అలాగే స్థానిక శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమి సభ్యత్వ నమోదు చేసిన సాధక్‌లను సన్మానించారు. గత సంవత్సరం కంటే ఈసారి 500కు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అమీర్, పవన్, మహేష్, హరీష్, బాలు, రామమూర్తి, వేణు, నవీన్, వామనమూర్తి, మంజునాథ్, సురేష్, హంసగిరి, గణేష్, కుమారేశ్, చంద్రశేఖర్, పాండు, రూపేష్, నవనీత, దివ్య, హేమ, సరస్వతి, కుసుమ, పవన్ కుమార్, భాస్కర్, శ్రీకాంత్, అంజి హరికుమార్ చంటి, చంద్ర, దేవా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ జనసేన నాయకులు శ్రీధర్, సుబ్రమణ్యం, గోవింద్, పలువురు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ టౌన్ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు గాజుల నరేష్ రాయల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్ పట్టణ డి సి సి బి చైర్మన్ పగడాల రమణ అధ్యక్షతన కార్యాలయం నందు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో టౌన్ వైస్ ప్రసిడెంట్ నందు సంబేపల్లి ,చెర్రీ,పండు, శీన, రవి, మొపూరి గంగాధర్, మనగాని మోహన్, మహేష్, సుమంత్, శీనా, చందు, ఏఎంసి డైరెక్టర్ శివ, నవీన్, మునికృష్ణ, పులిచర్ల ప్రెసిడెంట్ దీప మోహన్, వీర మహిళా పల్లవి, సాయి, రీతూ పాల్గొన్నారు. అలాగే రూరల్ మండల అధ్యక్షుడు విరూపాక్షి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు చైతన్య రాయల్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, అంబేద్కర సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు . సిఐ సుబ్బరాయుడు ఎస్సై అన్సర్ భాష చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో కష్టపడి పనిచేసే కార్మికులకు సేవ చేయడం జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక ముఖ్యమైన అంశం అని, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీ స్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి హరి నాయక్, మండల కార్యదర్శులు బాలాజీ నాయక్, వెంకటేష్, శ్రీనివాసులు, మండల నాయకులు పాముల హరి, శ్రీరాములు, పవన్ కుమార్,జనార్దన్ రాయల్, వెంకటేశ్ ,మణి, రమేష్, నాగరాజ నాయక్,బాబు, జ్ఞానేంద్ర, మహేష్ పాల్గొన్నారు.





# శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్లో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

## అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన







**చంద్రగిరి మేజర్‌న్యూస్:** మోహన్ బాబు యూనివర్సిటీ, శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన 34వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీకాంత్ ఓడెలా, అజయ్ భూపతి పాల్గొన్నారు. అలాగే సినీ నటుడు, మోహన్ బాబు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా. మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ విష్ణు మంచు, అలాగే నటులు రఘుబాబు, శివబాలాజీ, సప్తగిరి కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. మోహన్ బాబు యూనివర్సిటీకు చెందిన సుమారు 900మంది విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మంచు వీరాణికా విష్ణు మాట్లాడుతూ స్విమ్స్, రుయా, మెటర్నటీ, ఎన్‌టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్, అమరన్ హాస్పిటల్ వంటి ప్రముఖ ఆసుపత్రులకు రక్తదానం చేసి విద్యార్థులు మానవతా భావాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ సినీ దర్శకులు శ్రీకాంత్ ఓడెలా, అజయ్ భూపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ



విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల కూడా విజయానికి కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను పెంపొందించుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. డా,మోహన్‌బాబు మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ,విలువలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించడానికి నిరంతరం శ్రమించాలన్నారు. అలాగే విష్ణు మంచు మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను సరైన దిశలో ఉపయోగిస్తే, వారు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని ప్రోత్సహించారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు మోహన్ బాబు 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ ప్రదర్శించిన ప్రత్యేక ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధ్యాపకులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







ద్రౌపది దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వానం

**పుత్తూరు :మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం 6.30గంటలకు పుత్తూరు ద్రౌపదీ దేవి దేవాలయం నందు నిర్మించిన 40 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ ఎన్డీయే కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

## హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే, మంత్రిలకు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు

**కోట, మేజర్‌న్యూస్:** నెల్లూరుజిల్లాలో మండల కేంద్రమైన కోటలోని ఏవీకేఆర్ జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మోడల్‌స్కూల్‌గా ఎంపిక చేసినందుకు గూడూరుఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు కోట మాజీ ఎంపీపీ, టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం ఆయన నివాసంలో వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకొస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను



చిత్తూరు నగరంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కొంగారెడ్డిపల్లి లోని కరిమారమ్మ సర్కిల్‌లో ఏడవ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ అగ్రహారం వెంకటేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశ్నించే తత్వంతో పార్టీ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన సిద్ధాంతాలను ఇప్పటివరకు క్రమం తప్పకుండా పాటించడం అభినందనీయం అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమ, అభివృద్ధి కార్యక్రమాలలో తమ పార్టీతోపాటు, బిజెపికి జనసేన పార్టీ ఇస్తున్న సహకారం అపూర్వమన్నారు. రానున్న రోజుల్లోనూ అదే తరహా సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఇదిలా ఉండగా ఆవిర్భావ దినోత్సవం అని హాజరైన ఎమ్మెల్యేకు జనసేన పార్టీ నాయకులు భారీ భా భానసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. కాగా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేవినేని యశ్వంత్, ప్రధాన కార్యదర్శి జి ఆర్ భాను ప్రసాద్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఉయ్యాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకురాలు కడియాల పుష్ప, చిత్తూరు నగర అధ్యక్షులు వక్కల సంతోష్, పార్టీ నాయకులు రెడ్డిగుంట కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ.. జనసేన జెండా

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ ఉంటుందని ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర



కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావ్ తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం వాడ వాడల ఘనంగా నిర్వహించారు. ముందుగా గూడూరు పట్టణంలోని నియోజకర్గ కార్యాలయంలో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్రా కార్యదర్శి లీగల్ సెల్ ఒ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి అనేక కష్టనష్టాలకు ఓర్చి 2024 ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో 100 శాతం విజయం సాధించే దిశగా ఎదగడం జరిగిందన్నారు. రాజ్యాధికారం దక్కని కులాలకు జనసేన పార్టీ అధికారం దక్కేలా చేస్తుందని, పార్టీ సిద్ధాంతాలకు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జనసైనికులు, నాయకులు, వీర మహిళలు నడుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడాలని పిలుపునిచ్చారు. అనంతరం గూడూరు పిఓసి మోహన్ మాట్లాడుతూ పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న కార్యకర్తలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లో పార్టీ సిద్ధాంతాలతో పాటు పార్టీ సభ్యత్వం గురించి ప్రతి ఒక్కరికి తెలియచేసి జనసేన సభ్యత్వం పొందేలా చూడాలన్నారు. అనంతరం గూడూరు మండలం కొండగుంట గ్రామంలో మండల అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, కోట మండలం కేశవరం వద్ద గురుబాబు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ, వాకాడు మండలం కొండాపురం వద్ద మురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన జండా ఆవిష్కరణ, చిట్టమూరు మండలం మొలకలపూడి గ్రామంలో ముని శేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, చిల్లకూరు మండలం లింగవరం, గుమ్మలదిబ్బ, వరగలి వద్ద ఘనంగా జండా ఆవిష్కరణ నిర్వహించి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# లక్కీ హ్యాండ్ 'వినోద్ కుమార్ రెడ్డిచే కోటలో "గణేష్ ఎంటర్ప్రైజెస్" ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభం

**కోట, మేజర్‌న్యూస్:**



నగరాల స్థాయి షాపింగ్ కోటలోనే – భారీ ఎలక్ట్రానిక్ షోరూంను సెంటిమెంట్‌గా మారిన 'లక్కీ హ్యాండ్' – వినోద్ కుమార్ రెడ్డి ఆశీస్సు లతో వ్యాపార రంగంలోకి గణేష్ ఎంటర్ప్రైజెస్ అడుగు పెట్టారు. టీవీ, ఫ్రిజ్ విభాగాలను పలగాటి భాస్కర్ రెడ్డి, మద్దాలి సర్వోత్తమ్ రెడ్డిలు ప్రారంభించారు.నెల్లూరు, తిరుపతి వెళ్లాల్సిన అవసరం లేకుండా హోల్సేల్ ధరలకే బ్రాండెడ్ ఎలక్ట్రానిక్స్ ఇక కోటలోనే లభ్యంఅవుతాయని షోరూం యజమాని చంద్రారెడ్డి సాయి లీల దంపతులు పేర్కొన్నారు. గతంలో కోటలో ఎక్స్ట్రా మార్ట్‌ను ప్రారంభించి అది ఘనవిజయం సాధించడంతో, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిని 'లక్కీ హ్యాండ్'గా స్థానికులు భావిస్తారు. ఆయన



చేతుల మీదుగా షాపు ప్రారంభిస్తే వ్యాపారం అద్భుతంగా జరుగుతుందనే నమ్మకంతో, ఈ భారీ ఎలక్ట్రానిక్ షోరూంను కూడా ఆయన చేతుల మీదుగానే జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద టీవీలు, ఏసీలు, వాషింగ్ మిషన్లు కొనాలంటే ఇకపై నెల్లూరు, తిరుపతి లేదా గూడూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు జలీల్ భాష, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్,ధార సురేష్, పేర్నాటి కిరణ్ కుమార్, తూపిలి రాధాకృష్ణారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# సూళ్ళూరుపేట సహకార సంఘంలో 'టోకన్' మాఫియా..

## చైర్మన్ వేధింపులపై సీఈఓ ఆవేదన!



**సూళ్లూరుపేట, మేజర్, మ్యూస్..** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట: గత 20 ఏళ్లుగా సూళ్ళూరుపేట రైతు సేవా సహకార సంఘంలో నిబద్ధతతో పనిచేస్తున్న సీఈఓపై చైర్మన్ మరియు ఆయన అనుచరులు దౌర్జన్యానికి దిగిన ఘటన శుక్రవారం స్థానికంగా కలకలం రేపుతోంది. సంఘం అభివృద్ధి కోసం అప్పులను తీర్చి, రైతులకు అండగా ఉంటున్న తనను.. రాజకీయ స్వార్థం కోసం చైర్మన్ వేధిస్తున్నారని సీఈఓ సుల్తాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిబంధనల ప్రకారం ఎరువులు పంపిణీ చేయనీయకుండా, చైర్మన్ తను ఇచ్చే 'టోకన్ల' (చిట్టాలు) ద్వారానే ఎరువులు ఇవ్వాలని సీఈఓపై ఒత్తిడి తెస్తున్నారు. దీనివల్ల సాధారణ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చైర్మన్ అనుచరులకు ఆధార్ కార్డులు, వేలిముద్రలు లేకుండానే ఎరువులు ఇవ్వాలని ఆదేశిస్తున్నారని, దీనివల్ల అధికారుల నుంచి తనకు షోకాజ్ నోటీసులు కూడ వచ్చాయని గతంలో కూడ పోలీసులకు పిర్యాదు కూడ చేసియున్నారని గతంలో పిర్యాదుని అడ్డుకుంటున్నారని సీఈఓ పేర్కొన్నారు అవినీతికి సహకరించనందుకు చైర్మన్ తన అనుచరులను, గుండాలను తీసుకువచ్చి కార్యాలయంలోనే తనపై భౌతిక దాడికి ప్రయత్నించారని, అసభ్య పదజాలంతో దూషించారని సీఈఓ వాపోయారు.ఎరువుల విక్రయాల్లో నిధుల దుర్వినియోగం జరుగుతోందని, అర్హులైన రైతులకు కాకుండా చైర్మన్ వర్గీయులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నా పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని, సీఈఓకు రక్షణ కల్పించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

# ఘనంగా శ్రీ ప్రసన్న అగ్నిమారమ్మ 46వ బ్రహ్మోత్సవం

## 15 న అగ్నిగుండం, పచ్చగరిగా, పుష్పల్లకి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని డికేపల్లిలో నెలకొనియుండు గ్రామ దేవత శ్రీ ప్రసన్న అగ్నిమారమ్మ అను లోకమాత వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతోంది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మణి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైందన్నారు. గత 46 సంవత్సరాలుగా దలవాయి కొత్తపల్లిలో శ్రీ ప్రసన్న అగ్నిమారి అమ్మవారి అమ్మవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈనెల 6 తేదీ శుక్రవారం మొదలై ఈనెల 16వ తేదీ సోమవారం వరకు పగలు ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హరికథలు, రాత్రుల యందు ఉత్సవ ములు, నాటకములు జరుపనున్నట్లు తెలిపారు. 15 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అగ్నిగుండం, పచ్చిగరిగ, పుష్ప పల్లకి ,నయండి, గ్రూప్ డాన్స్, నాటకము, బానవేడుకలు కీళ్లగుర్రముల అతి వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ప్రతి ఏటా అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించ దం జరుగుతుందన్నారు. భక్తాదూలం దరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.





ఈ కార్యక్రమంలో ఆల య ధర్మకర్తలు విజయ్ కుమార్ నాయుడు, ప్రవీ ణ్ కుమార్ నాయుడు, హరికు మార్ నాయుడు మరియు భాస్కర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అక్రమ టపాసుల నిల్వలపై ఆకస్మిక తనిఖీ



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుప్పం టౌన్ నందు శనివారం అర్బన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య ఆధ్వర్యంలో పోలీసులు అక్రమ టపాసుల నిల్వల పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కుప్పం ఎస్ డిపిఓ వారి ఉత్తర్వుల మేరకు కుప్పం అర్బన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య తన సిబ్బందితో పాటు ప్యాలస్ రోడ్డులో తనిఖీ చేయగా ఎన్.దేవేంద్రన్ అను వ్యక్తి తన ఇంటి ముందర వున్న ఖాళీ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ మొత్తంలో టపాసులు నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించి అక్రమ టపాసుల యజమాని పైన కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.ఈ టపాసుల విలువ సుమారు 4,22,260 రూ" వుంటుందన్నారు. ఈ విషయం పై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది అన్నారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే నూతన గృహప్రవేశంలో తెలుగుదేశం నేతలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, కన్నలి మోహన్ రెడ్డి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆస్వాదించారు.

## కుప్పంలో గ్యాస్ గోడౌన్ తనిఖీ




**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ను తహశీల్దార్ చిట్టిబాబు శనివారం తనిఖీ చేశారు. స్టాక్ ఏ మేరకు ఉంది, వినియోగదారులకు ఎలా డెలివరీ చేస్తున్నారంటూ ఆరా తీశారు. డొమెస్టిక్ సిలిండర్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుక్ చేసుకున్న వారికి అందజేయాలని తహశీల్దార్ స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ లో ఏవైన సాంకేతిక సమస్యలు ఉంటే వినియోగదారులకు ముందుగా తెలియజేయాలన్నారు.

# కుప్పం కోర్టులో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

## 1083 కేసులు పరిష్కారం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 1083 కేసులు రాజీ ద్వారా పరిష్కారం అయినట్టు చిత్తూరు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కుప్పం కోర్టు ఇన్‌చార్జ్ బి.శిరీష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల సివిల్, క్రిమినల్ కేసులను పరస్పర రాజీతో పరిష్కరించడం జరిగిందన్నారు.అందులో భాగంగా సివిల్ కేసులు 15 పరిష్కరించబడగా, వాటికి సంబంధించి సుమారు రూ. 37,88,140, అలాగే క్రిమినల్ కేసులు 1068 పరిష్కరించబడి రూ. 15,95,453 మొత్తం పరిష్కారం జరిగినట్టు తెలిపారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ వేదికగా నిలుస్తోం దని, ఇందువల్ల కచ్చిదారులకు సమయం, ధనం ఆదా అవు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెంచ్ సభ్యురాలిగా శైలజశ్రీ, ఏపీపీ, సీని యర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, న్యాయవాదులు,బార్ అసో సియేషన్ అధ్యక్షులు కె. చంద్రప్ప, పలువురు న్యాయ వాదులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టపాసుల గోడౌన్ల ఆకస్మిక తనిఖీ

## భద్రతా చర్యలు పాటించని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవు



కుప్పం, మేజర్ న్యూస్:టపాసుల గోడౌన్ల దారులు నియమాలను పాటించని పక్షంలో సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ పార్థసారధి హెచ్చరించారు. కుప్పం పట్టణంలోని లైసెన్సెడ్ గోడౌన్లను కుప్పం డీఎస్పీ పార్థసారధి, సి.ఐ శంకరయ్య లు కలిసి తనిఖి నిర్వహించారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కుప్పం డీఎస్పీ కొన్ని సూచనలు చేశారు. టపాసుల గోడౌన్ల దారులు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో లేదా నివాస గృహాల మధ్య టపాసులను నిల్వ చేయకూడదు అన్నారు. టపాసుల విక్రయం సమయంలో భద్రతా చర్యలు పాటిస్తూ ప్రజలకు కూడా జాగ్రత్తలు సూచించారు.పై నియమాలను పాటించని పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ పార్థసారధి హెచ్చరించారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని మిట్టపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల లో పదో తరగతి పరీక్షలు రాయినున్న విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన విద్యాసామాగ్రిని స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు చలపతి, హైదర్ వల్లి, షబ్బీర్ బాషా పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి 10 వ తరగతిలోఅత్యుత్తమ మార్కులతో పాస్ అవ్వాలని, పరీక్షలకు మరో రెండు రోజులు సమయం ఉన్న నేపథ్యంలో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా చదువుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ఉండాలని వారు సూచించారు.

# కుల మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం,మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు లో ఆత్మీయత, మతసమరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కంగుందిలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.,ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ.. రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు కుల,మత సామ్రాస్యానికి ప్రతికగా నిలుస్తుంది అన్నారు.ఎండలు తీవ్రంగా ఉండడంతో ముస్లిం సోదరులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

